మల్లన్నసాగర్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న ముస్తాబాద్ రైతులు

చెరువులు, కుంటలు నింపండి

- పంటలు ఎండిపోకుండా చూడండి
- తహసీల్దార్‌కు రైతుల వినతి
- ప్రత్యేక బస్సులో మల్లన్నసాగర్ ప్రాజెక్టుకు పయనం

ముస్తాబాద్, ఫిబ్రవరి 5: మల్లన్నసాగర్ ప్రాజెక్టు కాలువల ద్వారా ముస్తాబాద్ మండలంలోని ఎగువ ప్రాంతాల్లో ఉన్న చెరువులు, కుంటలు నింపాలని రైతులు వేడుకుంటున్నారు. ఈ మేరకు బుధవారం ముస్తాబాద్ పట్టణ అఖిలపక్షం ఆధ్వర్యంలో రైతులు తహసీల్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎక్కువ మంది రైతులు యాసంగిలో వరి సాగు చేశారని, ఎండలు ముదిరితే నీటి ఎద్దడి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, మానేరు కాలువకు ఎగువన ఉన్న గ్రామాల్లోని చెరువులు, కుంటలను మల్లన్నసాగర్ జలాలతో నింపాలని కోరారు. అనంతరం వారు మూడు ప్రత్యేక వాహనాల్లో మల్లన్నసాగర్ ప్రాజెక్టుకు వెళ్లి, నిల్వ ఉన్న నీటిని పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ముస్తాబాద్ పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండీ సర్వర్‌పాషా, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, యూత్ మండలాధ్యక్షుడు శీలం స్వామి, గూడూరి భరత్, తాళ్ల రాజు, కంచం నర్సింహులు, అన్వర్, శరయ్య, ముక్క మల్లయ్య, బండి ఎల్లం, కోడె శ్రీనివాస్, ఎండీ జహంగీర్, రైతులు నీరటి సత్యం, అరుట్ల నర్సింహా రెడ్డి, ప్రసాద్ రెడ్డి, నీరటి శంకర్, దేవేందర్ రెడ్డి, పెంటయ్య, అనమేని రాములు, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మల్లన్నసాగర్ ప్రాజెక్టు కాలువ ద్వారా చెరువులు, కుంటలను నింపాలని ముస్తాబాద్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

బాధిత కుటుంబానికి చల్మెడ పరామర్శ

కనగర్తిలో బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

కోనరావుపేట, ఫిబ్రవరి 5: మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన సెస్ రిటైర్డ్ ఉద్యోగి మద్దూరి రామ్‌రెడ్డి తల్లి శంకరవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ఆమె మృతిపై ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

LOSS OF RC

★I CHILUKA HARISH, S/o. MURALIDHAR, R/o. Vidya Nagar, Karimnagar, my original RC No: "TS02FD6414" Motorcar was Lost. If found anyone Cont: 8125948101.
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఫొటోలు, వీడియోలు తీసిన ఒకరి అరెస్ట్

కోనరావుపేట, ఫిబ్రవరి 5: మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన బత్తుల అంజయ్య తాను స్నానం చేస్తుండగా వీడియో, ఫొటోలు తీశాడని గ్రామానికి చెందిన ఓ మహిళ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేసి అంజయ్యను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి తెలిపారు.

విద్యుత్ మోటార్ చోరీ

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 5 : మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన రైతుకు కేతిరెడ్డి మధుసూదన్ రెడ్డికి చెందిన విద్యుత్ మోటార్‌ను బుధవారం గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని గ్రామస్తులు తెలిపారు. మూడు నెలల క్రితం కూడా గ్రామానికి చెందిన ఇద్దరు రైతుల విద్యుత్ మోటార్లు, స్టార్టర్లు దొంగిలించారు. దొంగలను పట్టుకోవాలని గ్రామస్తులు కోరారు.

నిరుపేదలకు ప్రభుత్వ భూమి పంచాలి

వీర్నపల్లి, ఫిబ్రవరి 5: ప్రభుత్వ భూమిని గుర్తించి అర్హులైన నిరుపేదలకు పంచాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకల పరశురాం అన్నారు. ఈ మేరకు తహసీల్దార్ మారుతీరెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేసి, ఆయన మాట్లాడారు. ధరణి అమలులోకి వచ్చిన అనంతరం మండలంలో కబ్జాకు గురైన భూములను గుర్తించాలన్నారు. నిరుపేదలకు పంచడంతోపాటు ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలన్నారు. అవసరమైతే జిల్లాస్థాయిలో ఒక కమిటీ వేసి కబ్జాకు గురైన భూముల లెక్క తీయాలని పేర్కొన్నారు. ఇక్కడ జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల మహేశ్, మండలాధ్యక్షుడు పర్మాల మల్లేశం, నేతలు జోగినిపల్లి మల్లేశం, బండారి మహేశ్, తదితరులున్నారు.

చర్యలు తీసుకుంటాం

వేములవాడ, ఫిబ్రవరి 5(బోయినపల్లి): మండలంలోని గ్రామాల్లో వేసవిలో తాగునీటికి ఇబ్బంది పడకుండా తక్షణమే చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అభిషేక్ రావు అన్నారు. బుధవారం మండలంలోని మల్లాపూర్, మానువాడ, కొత్తపేట గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో నీటి అవసరాలపై ఆయన పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా సమస్యలు ఏర్పడితే వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈనెల 10వ తేదీలోగా గ్రామాల్లోని తాగునీటి అవసరాలు, సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించేలా చూడాలని సూచించారు.

మాజీ సర్పంచుల అరెస్ట్

- 'చలో సెక్రటరియేట్'కు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు
- స్థానిక పోలీస్‌స్టేషన్లకు తరలింపు • మండిపడ్డ మాజీ సర్పంచులు
- పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్

సిరిసిల్ల రూరల్ : తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచులు

ఎల్లారెడ్డిపేటలో..

గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో ..

సిరిసిల్ల రూరల్/గంభీరావుపేట/ఎల్లారెడ్డిపేట/చందుర్తి, ఫిబ్రవరి 5: తమ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ఇప్పించాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచులు 'చలో సెక్రటరియేట్' కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో స్థానిక పోలీసులు బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా మండల మాజీ సర్పంచులను ముందస్తుగా అరెస్ట్ చేసి, ఠాణాలకు తరలించారు. తమ సమస్యలకు పరిష్కారం చూపమని అడిగితే ప్రతిసారి అరెస్టులు చేయడమేంటని మాజీ సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లుల సమస్యను పరిష్కరిస్తామని గతంలో హామీ ఇచ్చి.. ఇప్పుడు ఇబ్బందులకు గురి చేయడమేంటని ప్రశ్నించారు. 14నెలలుగా బిల్లులు చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. తమ సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించడం తగదని, వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు గనప శివజ్యోతి, సురభి నవీన్‌రావు, ఉమా రాజు, కొయ్యడ రమేశ్, ఆత్మకూరి రంగయ్య, పరశురాములు, పోచయ్య, బాలసాని పరశురాములు, నంద గిరి నర్సయ్య, మోతె రాజిరెడ్డి, ఏనుగు కేశవరావు, అజ్మీరా బాల్య, సుతారి బాలరాజు, శివరాత్రి నర్సింహులు, చిలుక అంజిబాబు, ఆయిలేని కమలాకర్ రావు, రాపల్లి గంగాధర్, లింగంపల్లి కరుణాకర్, మ్యాకల పరశురాములు, గట్టు లక్ష్మీనారాయణ, గంప మల్లీశ్వరి వెంకన్న, శారద శ్రీనివాస్, పుల్లెల లక్ష్మీలక్ష్మణ్, బీఆర్ఎస్ చందుర్తి మండలాధ్యక్షుడు మ్యాకల ఎలయ్య, మాజీ సర్పంచుల ఫోరం జేఏసీ జిల్లా కన్వీనర్ దుమ్మ ఆనంద్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ డప్పుల అశోక్, తదితరులున్నారు.

చందుర్తి: మాజీ సర్పంచులకు సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎల్లయ్య

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు

వేములవాడ, ఫిబ్రవరి 5: రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నియోజకవర్గ నాయకులు పోతు అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని చిన్నచూపు చూస్తోందని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.4600 కోట్లుండగా విద్యార్థుల విద్య ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను వేధిస్తుండగా, రీయింబర్స్‌మెంట్ వస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని వేధిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో విద్యార్థి విభాగం నాయకులు తుమ్మల దిలీప్, ఫార్వేజ్, రఫీ, శివ, రాకేశ్, సాయి తదితరులున్నారు.

కాలువకు గండి

- తాత్కాలిక మరమ్మతు చేసిన అధికారులు

గండి పడడంతో ఒర్రెలోకి పోతున్న వరద నీరు

వేములవాడ, ఫిబ్రవరి 5(బోయినపల్లి): మండలంలోని మానువాడ మధ్య మానేరు జలాశయం నుంచి ఎడమ కాలువ ద్వారా పది క్యూసెక్కుల నీటిని అధికారులు బుధవారం విడుదల చేశారు. అయితే ఒకేసారి పది క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో వెంకట్రావుపల్లి గ్రామ సమీపంలోని ఒర్రె వద్ద కాలువలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో పొలాలకు వెళ్లే రహదారికి కోత ఏర్పడింది. దీంతో కాల్వకు కూడా గండిపడి పొలాలకు నీళ్లు అధికంగా వెళ్లడంతో పంచాయతీ కార్యదర్శి ఐలయ్య చేరుకొని రైతుల సహాయంతో ఎక్స్‌కవేటర్‌తో మట్టి నింపి, ఒర్రెలో పేరుకుపోయిన చెత్తను తొలగించి తాత్కాలిక మరమ్మతులు చేశారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నూకలమర్రి క్రీడాకారులు

చందనం ప్రశాంత్, లిక్కిడి రాహుల్

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 5 : వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన చందనం శ్రీకాంత్, లిక్కిడి రాహుల్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని యువజన సంఘాల నాయకుడు సోమినేని బాలు పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో రాజన్న సిరిసిల్ల కబడ్డీ జట్టుకు కెప్టెన్‌గా శ్రీకాంత్ ఎంపిక కాగా సభ్యుడిగా రాహుల్ ఎంపికయ్యాడు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికవడంపై గ్రామస్తులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

రెడ్డి సంఘం అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 5: రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన గుండారపు కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్ష బరిలో ఆరుగురు ఉండగా ఏకగ్రీవం చేసేందుకు సంఘం సభ్యులు సమన్వయం చేశారు. దీంతో పోటీ అంజిరెడ్డి, కృష్ణారెడ్డి మధ్య ఉండగా గతంలో అంజిరెడ్డి ఇది వరకే పదవీ బాధ్యతలు చేపట్టడంతో అంజిరెడ్డి సహకారంతో కృష్ణారెడ్డి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కృష్ణారెడ్డి ప్రస్తుతం ఎల్లారెడ్డిపేట ప్రాథమిక సహకార సంఘం చైర్మన్‌గా ఉండగా ఈ నెలలో పదవీ కాలం ముగియనుంది. రెడ్డి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మండలానికి చెందిన పలువురు నాయకులు కృష్ణారెడ్డిని అభినందించారు.

పవర్‌లూం కార్మికులకు ఉపాధి కల్పించాలి

- పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్

మాట్లాడుతున్న నాయకులు మూషం రమేశ్

కలెక్టరేట్, ఫిబ్రవరి 5 : ప్రభుత్వం పవర్‌లూం కార్మికులకు ఉపాధి కల్పించి, మెరుగైన వేతనాలను అందించాలని పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూశం రమేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సిరిసిల్ల గణేశ్‌నగర్‌లోని పార్కులో గణేశ్‌నగర్‌లో పనిచేస్తు న్న ఏరియా పవర్‌లూం కార్మికుల సమావేశం సీఐటీయూ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సమావేశంలో 2023 యారన్ సబ్సిడీ, కూ లి పెంపు, వర్క్ టూ ఓనర్, తదితర సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడే మూ షం రమేశ్ మాట్లాడుతూ, సిరిసిల్లలో సంవత్సర కాలంగా సరైన ఉపాధి లేక కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాని అ న్నారు. పాలియిస్టర్ వస్త్రానికి కూలి ఒప్పంద గడువు ముగిసినా య జమానులు కూలి పెంచడం లేదని, 2023 సంవత్సరం 10 శాతం యారన్ సబ్సిడీ అందించడంలో, వర్క్ టూ ఓనర్ పథకాన్ని అమ లు చేయడంలో అధికారులు కాలయాపన చేస్తున్నారన్నారని మండిపడ్డారు. పవర్‌లూం కార్మికుల డిమాండ్లను పరిష్కరించకుంటే ఫిబ్రవరి 17 తర్వాత సమ్మెకు వెళ్తామన్నారు. ఇందులో భాగంగానే సిరిసిల్ల పట్టణంలోని పవర్‌లూం కార్మికులను సంఘటితం చేయడం కోసం సమావేశాలు ఏర్పాటు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. సమావేశంలో పవర్‌లూం కార్మికుల సమస్యలపై చర్చించి పవర్‌లూం వర్కర్స్ యూనియన్ సీఐటీయూ గణేశ్‌నగర్ ఏరియా నూతన కమిటీని ఎన్నుకున్నామన్నారు. గౌరవాధ్యక్షుడిగా ఆలె లక్ష్మీనారాయణ, అధ్యక్షుడిగా బాస శ్రీధర్, కార్యదర్శిగా బూర తిరుపతి, ఉపాధ్యక్షులుగా కొండ దేవేందర్, మిట్టపల్లి అశోక్, బొల్లి మోహన్, సహాయ కార్యదర్శులుగా బండి రాజశేఖర్, ఒడ్నాల రాములు, మంత సంగమేశ్, కమిటీ సభ్యులుగా ఆమంచ శ్రీనివాస్, బైరి రాజు, బింగి ఆనందం, వెంగళ లింగయ్య, కనుకుంట్ల మురళి, వడ్డేపల్లి చంద్రయ్య, సబ్బని శ్రీనివాస్, వెంకటేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, సిరిసిల్ల పట్టణాధ్యక్షుడు నక్క దేవదాస్, సందుపట్ల పోచమల్లు పాల్గొన్నారు.

భర్తకు మూడు నెలలు జైలు

రుద్రంగి, ఫిబ్రవరి 5: భార్యను వేధించిన కేసులో భర్తకు వేములవాడ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జ్యోతిర్మయి మూడు నెలల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ అశోక్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రంగి గ్రామానికి చెందిన లావణ్య తన భర్త ఆరేటి నరేందర్‌పై 2017 సంవత్సరంలో గృహ వేధింపులపై ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ ఎస్ రమేశ్ కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారన్నారు. దీనిపై వేములవాడ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జ్యోతిర్మయి సాక్షాధారాలు పరిశీలించి నిందితుడు ఆరేటి నరేందర్‌కు మూడు నెలల జైలు శిక్ష, రూ.1500 జరిమానా విధించిందన్నారు. చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ అశోక్ సకాలంలో కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, కోర్టు మానిటరింగ్ ఎస్ఐ రవీందర్ నాయుడు, సీఎంఎస్ మధుసూధన్‌ను ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు.

కేసీఆర్ పుట్టినరోజున మొక్కలు నాటాలి

వేములవాడలో హరిత సేన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

వేములవాడ, ఫిబ్రవరి 5: రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా హరితసేన జిల్లా కమిటీ పక్షాన ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా హరితసేన అధ్యక్షుడు బత్తిని కమల్ గౌడ్ అన్నారు. బుధవారం వేములవాడలో హరితసేన క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్ సూచన మేరకు హరిత సేన ఆధ్వర్యంలో ఫిబ్రవరి 17న మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటుదామని ఆయన పిలుపునిచ్చారు. అలాగే వేములవాడ నియోజకవర్గం పరిధిలో మండలాల వారీగా అధ్యక్షులను కూడా నియమించామని ఆయన తెలిపారు. ఇందులో నియోజకవర్గ అధ్యక్షుడిగా బుర్ర పూర్ణచందర్, వేములవాడ అధ్యక్షుడిగా ఏడపెల్లి మహేశ్, రుద్రంగి మండలాధ్యక్షుడిగా తర్రే గంగారెడ్డి, చందుర్తి మండలాధ్యక్షుడిగా నీరటి కిరణ్‌కుమార్, కోనరావుపేట మండలాధ్యక్షుడిగా ఎండీ రహీమ్, కథలాపూర్ మండలాధ్యక్షుడిగా గొల్లమడ గంగాధర్, బీమారం మండలాధ్యక్షుడిగా లింగాల తిరుమల్‌ను నియమించినట్లు ఆయన తెలిపారు.

వసతి గృహాలు శుభ్రంగా ఉంచుకోవాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా • మహాత్మా జ్యోతి బాపూలే విద్యాలయం తనిఖీ

పాఠశాలలోని తరగతిలో విద్యార్థులో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 5: వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఇప్పలపల్లి వద్ద ఉన్న మహాత్మా జ్యోతి బాపూలే విద్యాలయాన్ని కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయం ఆవరణ, తరగతి, వసతి గదులు, స్టోర్‌రూం, కిచెన్ పరిశీలించారు. అనంతరం 7, 8వ తరగతి సిలబస్ ఎంతమేరకు పూర్తయిందని ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఆహార పదార్థాలు నిల్వచేసే గదులు నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అన్ని తరగతుల విద్యార్థులతో నిత్యం ఆయా పాఠ్యాంశాలు చదివించాలన్నారు. పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు 10 జీపీఏ సాధించేలా ప్రణాళిక ప్రకారం సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ శ్రీనాథ్, ఉపాధ్యాయులున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

రుద్రంగి : సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలిస్తున్న ఏఎస్ సీడీవో అధికారి విజయలక్ష్మి

రుద్రంగి/చందుర్తి, ఫిబ్రవరి 5: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏఎస్ సీడీవో విజయలక్ష్మి అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ వసతి గృహంతో పాటు చందుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆమె బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మెనూ అమలు, హాజరుశాతం, రికార్డులు, రూం, టాయిలెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే భోజన పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఇక్కడ సంక్షేమ వసతి గృహ అధికారి రవీంద్రస్వామి ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

కోనరావుపేట, ఫిబ్రవరి 5: మండలంలోని ధర్మారం గ్రామంలో బోధి యూత్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుండ్రపల్లి అరుణ్, ఉపాధ్యక్షుడిగా గసికంటి రవి, కోశాధికారిగా మల్యాల అనిల్, కార్యదర్శులుగా దువ్వాల అజయ్, బొడ్డు సచిన్, దేవరాజు, భానుచందర్, రవివర్మ, సలహాదారులుగా శేఖర్, సంజీవ్, సంపత్, ప్రశాంత్ ఎన్నికయ్యారు.

ఇల్లంతకుంట : పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న మండల రెడ్డి సంఘం నాయకులు

తీన్మార్ మల్లన్నపై ఠాణాల్లో ఫిర్యాదు

సిరిసిల్ల రూరల్/కోనరావుపేట/ ఇల్లంతకుంట, ఫిబ్రవరి 5 : రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీర్మార్ మల్లన్నపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఠాణాల్లో ఫిర్యాదు చేశారు. తంగళ్లపల్లి, కోనరావుపేట, ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్లలో రెడ్డి సంక్షేమ సంఘం నేతలు ఫిర్యాదు చేశారు. ఇక్కడ రెడ్డి సంఘం మండలాధ్యక్షులు ఏసిరెడ్డి రాంరెడ్డి, భూంపెల్లి రాఘవ రెడ్డి, కస్తూరి భగవంతురెడ్డి, రెడ్డి సంఘం నాయకులు ఇంద్రసేనారెడ్డి, రవీందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, అనిల్ రెడ్డి, నారాయణ రెడ్డి, సురేందర్ రెడ్డి, సాంబ రెడ్డి, మేకల ప్రభాకర్‌రెడ్డి, కస్తూరి మధుకర్‌రెడ్డి, రాస రవీందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, అనిల్‌రెడ్డి, దశరథ్‌రెడి,వెల్ముల బాల్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, కిష్టారెడ్డి, తదితరులున్నారు.

కోనరావుపేట : పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐకి ఫిర్యాదు పత్రం అందజేస్తున్న రెడ్డి సంఘం సభ్యులు